HICON SERIES

CLASS 3 TERM-1

# తెలుగు భారతి

## LESSON 3






CLICK HERE TO ACTIVATE

LESSON

# 3. స్వేచ్ఛ

- కలువ కొలను సదానంద



అన్నయ్య తెచ్చాడు
చిన్నికొక చిలుక
చిన్ని తన గారాల
చెల్లాయి గనుక

చిన్న పంజర మొకటి
చేయించి అందు
చిన్నారి చిన్ని, తన
చిలుక నుంచింది

ఒక రోజు అమ్మాయి
ద్రాక్ష కొని తెచ్చింది
ప్రేమతో తన చిలుక
నోటి కందించింది

నీకేమి తెలుసులే
చిన్ని నా బాధ ?
పండ్లతో నా బాధ
బాపలేవమ్మ !



స్వేచ్ఛగా నింగిలో
సంచరిస్తుంటే
దాని కన్నా సుఖము
నాకెక్కడుంది?

పచ్చ పచ్చని చెట్ల
పచ్చ రంగులతో
కలిసి పోతే మనసు
తేలిపోతుంది

బంగారు పంజరమె
బందిఖానా నాకు
స్వేచ్ఛ లేకున్నప్పుడు
సుఖమెక్కడుంది ?

అని చిలుక బాధతో
కన్నీరు కార్చింది
అది చూసి పాపాయి
గుండె కరిగింది.

దయదలచి పంజరపు
తలుపు తెరిచింది
చిలకమ్మ తుర్రుమని
ఎగిరిపోయింది.



## అభ్యాసము

### I. అర్థాలు :

| | | |
|---|---|---|
| గారాల | = | ముద్దుల |
| పంజరము | = | బోను |
| బాపలేవమ్మ | = | పోగొట్టలేవమ్మ |
| స్వేచ్ఛ | = | స్వాతంత్ర్యం |
| సంచరించు | = | తిరుగు |
| బందిఖానా | = | జైలు |

### II. వ్యతిరేకపదాలు :

| | | |
|---|---|---|
| అమ్మాయి | × | అబ్బాయి |
| స్వేచ్ఛ | × | బందీ |
| సుఖము | × | దుఃఖము |
| నింగి | × | నేల |

III. ఏకవచనం - బహువచనం

| | | |
|---|---|---|
| పంజరం | - | పంజరాలు |
| పండు | - | పండ్లు |
| చెట్టు | - | చెట్లు |
| తలుపు | - | తలుపులు |

IV. క్రింది వాక్యాలలో తప్పు ( × ) ఒప్పు ( ✓ ) లను బ్రాకెట్లలో గుర్తించండి.

1. పాపాయి చిలుకకు ద్రాక్ష అందించింది. ( )
2. పండ్లతో నాబాధ తొలగిపోతుంది. ( )
3. చిలుకకు బంగారు పంజరమె బందిఖానా. ( )
4. పాపాయి చిలుకను వదలి వేసింది. ( )

V. క్రింది ఖాళీలను పూరించండి.

1. చిన్ని తన గారాల ____________ కనుక !
2. ఒకరోజు అమ్మాయి ____________ కొని తెచ్చింది.
3. ____________ తో నా బాధ బాపలేవమ్మ !
4. బంగారు ____________ బందిఖానా నాకు.
5. అది చూసి ____________ గుండె కరిగింది.
6. ____________ తుర్రుమని ఎగిరిపోయింది.

VI. ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

1. పాపాయి గుండె ఎందుకు కరిగింది ?
2. చిలుక ఏమి కోరుకుంది ?
3. చివరకు పాపాయి ఏమి చేసింది ?
4. ఈ గేయానికి మరొక పేరు సూచించండి.

VII. ఈ క్రింది పదాలకు సొంతవాక్యాలు రాయండి.

1. తుర్రుమని :
2. స్వేచ్ఛ :
3. గారాల :

VIII. క్రింది పదాలను పరిశీలించండి. ఉదాహరణలో చూపినట్లు లోపాలను గుర్తించండి. సరిచేసి రాయండి.

ఉదా : ఒడున = ఒడ్డున

1. తాబెలు : ______________

2. నికమె : ______________

3. తుర్రుమన : ______________

4. తలపు : ______________

5. పజరం : ______________

6. భాద : ______________

క్రింద ఇచ్చిన ఆధారాలతో గళ్లను పూరించండి.

| | | | | |
|---|---|---|---|---|
| 1 | | 3 | | 5 |
| | | | | |
| | 2 | | | |
| | | | 4 | |
| | | | 6 | |

**అడ్డం**

1. సూర్యుని జన్మదినం (5)
2. గొప్ప (2)
6. ఓ సినీ నటి పేరు (2)

**నిలువు**

1. సవతి ఉన్న వంట ఇల్లు (4)
2. స్త్రీకి మరో అర్థం (3)
3. ఉచితంగా ఇచ్చేవి (4)
4. మెడలో మెరిసేది (2)
5. స్నేహితునికి మరో అర్థం (3)